epaper.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

మన చౌరాస్తా Telugu News Channel

సంపుటి : 01 | సంచిక : 114 | గురువారం | 19.09.2024



**జనగామ కాంగ్రెస్‌లో** పాత కథలు మళ్లీ రిపీట్ అవుతున్నాయి. అప్పట్లో వర్గ విభేదాలతో మూడు ముక్కలైన పార్టీ ఎన్నికల ముందు ఒక్కతాటిపైకి వచ్చినా.. కొన్ని రోజులకే పార్టీలో మళ్లీ పాత పరిస్థితే ఏర్పడింది. దీంతో హైకమాండ్ పిలుపునిచ్చిన కార్యక్రమాలను 'ఎవరికి వారే యమునా తీరే' అన్నట్లు నిర్వహిస్తున్నారు. ఏఐసీసీ నేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై బీజేపీ మాజీ ఎమ్మెల్యే తన్వీదర్ సింగ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ హైకమాండ్ బుధవారం నిరసనకు పిలుపునిచ్చింది. ఈ నిరసన కార్యక్రమాన్ని జనగామ ప్రాంతంలో రెండు వర్గాలు వేరువేరుగా నిర్వహించాయి.

# మళ్లీ సేమ్ సీన్..!

## జనగామ కాంగ్రెస్‌లో ఎవరికి వారే లీడర్లు..!

అప్పట్లో పొన్నాల.. కొమ్మూరి..

ఇప్పుడు కొమ్మూరి.. కంచ..?

నిరసనలో మరోసారి బయట పడ్డ వర్గపోరు



2లో..



## జిల్లాలో 4,09,558 మంది ఓటర్లు

- గ్రామ పంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల
- అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి : కలెక్టర్

3




## సమరయోధులను అవమానించారు

- జనగామ కలెక్టర్‌పై గవర్నర్‌కు ఫిర్యాదు చేస్తాం
- సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి

4

General News



జనగామ అంబేద్కర్ సెంటర్‌లో నిరసన తెలుపుతున్న కొమ్మూరి వర్గీయులు

# మళ్లీ సేమ్ సీన్..!

- జనగామ కాంగ్రెస్‌లో ఎవరికి వారే..!
- అప్పట్లో పొన్నాల.. కొమ్మూరి.. ఇప్పుడు కొమ్మూరి.. కంచ..?
- నిరసనలో మరోసారి బయట పడ్డ వర్గపోరు

**మన చౌరాస్తా, జనగామ ప్రతినిధి :** జనగామ కాంగ్రెస్‌లో మళ్లీ పాత కథలు మళ్లీ రిపీట్ అవుతున్నాయి. అప్పట్లో వర్గ విభేదాలతో మూడు ముక్కలైన పార్టీ ఎన్నికల ముందు ఒక్కతాటిపైకి వచ్చినా.. కొన్ని రోజులకే పార్టీలో మళ్లీ పాత పరిస్థితే ఏర్పడింది. దీంతో హైకమాండ్ పిలుపునిచ్చిన కార్యక్రమాలను 'ఎవరికి వారే యమునా తీరే' అన్నట్లు నిర్వహిస్తున్నారు. ఏఐసీసీ నేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై బీజేపీ మాజీ ఎమ్మెల్యే తన్వీదర్ సింగ్ చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై కాంగ్రెస్ హైకమాండ్ బుధవారం నిరసనకు పిలుపునిచ్చింది. ఈ నిరసన కార్యక్రమాన్ని జనగామ ప్రాంతంలో రెండు వర్గాలు వేరువేరుగా నిర్వహించాయి.

## ఎవరికి వారే..!

కాంగ్రెస్ హైకమాండ్ పిలుపు మేరకు చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ నేతలు రెండు వర్గాలు వీడిపోయి చేపట్టారు. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో కొమ్మూరి వర్గీయులుగా పేరున్న నేతలు బీజేపీ మాజీ ఎమ్మెల్యే తన్వీదర్ సింగ్, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ ఫ్లెక్సీలను దహనం చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల నర్సిరెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బనుక శివరాజ్ యాదవ్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బడికే ఇందిరా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వంగాల కళ్యాణి, పీఏసీఎస్ డైరెక్టర్ వంగాల మల్లారెడ్డి, కౌన్సిలర్ గాదెపాక రాంచందర్, మాజీ కౌన్సిలర్ మేడ శ్రీనివాస్, మంత్రి శ్రీశైలం, ఎస్సీ సెల్ రాష్ట్ర జాయింట్ కన్వీనర్ మిద్దెపాక సిద్దులు, నాయకులు బొట్ల నర్సింగరావు, తోట సత్యం, మిద్దెపాక స్టాలిన్ తదితరులు పాల్గొన్నారు. ఇక కొమ్మూరి వ్యతిరేక వర్గంగా మారిన నేతలు జనగామ జిల్లా ఎస్సీ సెల్ జిల్లా చైర్మన్ గానిపాక మహేందర్, జనగామ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దూడల సిద్దయ్య గౌడ్ ఆధ్వర్యంలో జనగామ ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ వద్ద ప్రధాని మోడీ, శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ దిష్టి బొమ్మలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు వరసగా చేస్తున్న వ్యాఖ్యలను తాము ఖండిస్తున్నట్టు ప్రకటించారు. కార్యక్రమంలో జనగామ జిల్లా సీనియర్ నాయకులు సర్వాల నరసింగరావు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎర్రమల సుధాకర్, టీపీసీసీ మాజీ సెక్రెటరీ కంచ రాములు, చింతకింది మల్లేష్ నేత, మాజీ మండల అధ్యక్షుడు చిర్ర సత్యనారాయణ రెడ్డి, కొన్నె మహేందర్ రెడ్డి, సేవాదళ్ కాంగ్రెస్ రాష్ట్ర సెక్రెటరీ సుంకరి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్ ముత్యాల చందర్, జాయ మల్లేష్, నియోజకవర్గ అధ్యక్షుడు దాసరి శేఖర్ యాదవ్, కొమ్ము బలమైసయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు తోటపల్లి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మంట పెడుతున్న 'మార్కెట్ పీఠం'

జనగామ కాంగ్రెస్‌లో నామినేటెడ్ పోస్టుల వల్లే వర్గపోరు మొదలైనట్టు తెలుస్తోంది. 2023 డిసెంబర్‌లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది. ఆ తర్వాత జనవరి, ఫిబ్రవరిలో జనగామలో ఎలాంటి వర్గ విబేధాలు కనిపించలేదు. అయితే మార్చి నుంచి ప్రభుత్వం నామినేటెడ్ పోస్టుల భర్తీకి శ్రీకారం చుట్టింది. అప్పటి నుంచి జనగామ నేతల్లో చీలికలు వచ్చినట్టు తెలుస్తోంది. ఈ క్రమంలో కొమ్మూరి వెంట కొందరు నేతలు ఉంటే.. మరి కొందరు వ్యతిరేక వర్గంగా మారిపోయారు. దాదాపు ఏడు నెలలుగా ఈ వర్గపోరు కొనసాగుతున్నా.. హైకమాండ్ స్పందించకపోవడం విచారకరమని పార్టీలోని మరి కొందరు నేతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అదిష్ఠానం స్పందించి ఇరు వర్గాల మధ్య సయోధ్య కుదర్చకుంటే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో భారీ మూల్యం తప్పదని వారు అంటున్నారు.



ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ సెంటర్‌లో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కంచ రాములు వర్గీయులు



# రాహుల్‌ను విమర్శిస్తే ఖబర్దార్

- జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి

**చేర్యాల, మన చౌరాస్తా :** ఏఐసీసీ అగ్ర నేత, పార్లమెంట్ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై ఢిల్లీ బీజేపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే తన్వీదర్ సింగ్ చేసిన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని, రాహుల్ గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఖబర్దార్ అని జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి హెచ్చరించారు. రాహుల్ గాంధీపై తన్వీదర్ సింగ్, మహారాష్ట్ర శివసేన ఎమ్మెల్యే సంజయ్ గైక్వాడ్ చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ బుధవారం కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ వద్ద నిరసన తెలిపి వారి ఇద్దరి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం కొమ్ములు మాట్లాడుతూ వారి వ్యాఖ్యలకు నిరసనగా రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ నేతల దిష్టిబొమ్మలు దహనం చేస్తున్నామని అన్నారు. రాహుల్ గాంధీపై బీజేపీ నేతలు వరుసగా చేస్తున్న తీవ్రమైన వ్యాఖ్యలను ఖండిస్తూ ప్రజాస్వామ్య వాదుల మద్దతుతో నిరసన కార్యక్రమం చేపడుతున్నామని తెలిపారు. బీజేపీ నేతలు ప్రతిసారి ప్రజలను రెచ్చగొట్టే విధంగా ప్రకటనలు చేస్తూ వారిని తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, ఇదంతా ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. తమ నాయకుడిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే గుణపాఠం చెప్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కొమ్ము రవి, కౌన్సిలర్లు ఆడెపు నరేష్, తుమ్మ లీల సంజీవులు, నాయకులు పుర్మా ఆగంరెడ్డి, రామగళ్ల పరమేశ్వర్, ఆడెపు చంద్రయ్య, మంచాల చిరంజీవిలు, దాసరి శ్రీకాంత్, సనాది భాస్కర్, మార్కెట్ డైరెక్టర్లు పాల లక్ష్మీనారాయణ, తడక లింగం, అంబాల రాములు గౌడ్, రాజు, శంకర్ గౌడ్, ప్రసాద్ గౌడ్, పశ్చిమడ్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలి

- ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ధర్మ భిక్షం

**నర్మెట, మన చౌరాస్తా :** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్లను విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ జనగామ జిల్లా కార్యదర్శి ధర్మ భిక్షం డిమాండ్ చేశారు. నర్మెటలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కళాశాల కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు రూ.8 వేల కోట్ల దాకా స్కాలర్ షిప్స్, ఫీజు రియంబర్స్‌మెంట్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. స్కాలర్ షిప్స్ రాకపోవడంతో పేద, మధ్య తరగతి కుటుంబాల విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. కాలేజీల్లో టాయిలెట్స్, ప్రహరీలు లేక విద్యార్థులు ఇబ్బందుతు పడుతున్నారని, కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే, ఎంపీలు తమ ప్రత్యేక నిధుల నుంచి మంజూరు చేసి సమస్య పరిష్కారించాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి యకన్నా రాథోడ్, మండల నాయకులు అఖిల, ముకేష్, శ్రీజ, హారిక, ప్రవీణ్, వేణు, రిషి, దీప్తి, అక్షయ తదితరులు పాల్గొన్నారు.

Local News



# జిల్లాలో 4,09,558 మంది ఓటర్లు

- గ్రామ పంచాయతీల డ్రాఫ్ట్ ఓటర్ జాబితా విడుదల
- అభ్యంతరాలను తెలియజేయాలి
- కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

**జనగామ, మన చౌరాస్తా :** గ్రామ పంచాయతీల్లో గల వార్డుల వారీగా డ్రాఫ్ట్ ఓటర్ జాబితాను రూపొందించి, చాయతీ కార్యాలయాల్లో ప్రదర్శించినట్లు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు. ఈ బితాలో అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలని వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులను ఆయన కోరారు. బుధవారం జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జిల్లాలోని 283 గ్రామ పంచాయతీ పరిధిలో 2,576 వార్డులు ఉన్నాయని, ఇందులో 2,02,981 మంది పురుష ఓటర్లు ఉండగా, 2,06,573 మంది మహిళా ఓటర్లు, ఇతరులు నలుగురితో కలిపి మొత్తం 4,09,558 మంది ఓటర్లు ఉన్నట్లు పేర్కొన్నారు. మొత్తం పోలింగ్ కేంద్రాలు 2,576 కాగా, బ్యాలెట్ బాక్సులు 2,041 ఉన్నాయని, పోలింగ్ సిబ్బంది మొత్తం 5,669 మంది ఉన్నారని తెలిపారు. అలాగే ఈ గ్రామ పంచాయతీ ఎన్నికలు మూడు దశల్లో జరుగుతాయన్నారు. దీనిలో భాగంగా మొదటి దశలో జనగామ నియోజకవర్గంలో నర్మెట, తరిగొప్పుల, బచ్చన్నపేట, జనగామ, లింగాలఘనపురం మండలాలు ఉండగా, వాటిలో మొత్తం 100 గ్రామ పంచాయతీల వారీగా పురుష ఓటర్లు 6,9025 మంది కాగా, మహిళా ఓటర్లు 70,572 మంది, ఇతరులు ఒకరుగా మొత్తం 1,39,598 ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు 906 ఉన్నాయన్నారు. రెండో దశలో పాలకుర్తి నియోజకవర్గంలో దేవరుప్పుల, పాలకుర్తి, కొడకండ్ల మండలాలు ఉండగా వాటిలో మొత్తం 91 గ్రామ పంచాయతీల వారీగా 5,7979 మంది పురుష ఓటర్లు, 58,514 మంది మహిళా ఓటర్లు, ఇతరులు ఇద్దరుగా మొత్తం 1,16,495 ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు 800 ఉన్నాయన్నారు. అదే విధంగా మూడో దశలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో చిల్పూర్, ఘనపూర్ (స్టేషన్), రఘునాథపల్లి, జాఫర్గడ్ మండలాలు ఉండగా వాటిలో మొత్తం 92 గ్రామ పంచాయతీలు ఉన్నాయని తెలిపారు. ఇందులో 75,977 మంది పురుష ఓటర్లు, 77,488 మహిళా ఓటర్లు, ఇతరులు ఒకరుగా మొత్తం 1,53,466 ఓటర్లు ఉన్నారని, మొత్తం పోలింగ్ కేంద్రాలు 870 ఉన్నాయని వివరించారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల తరువాత మండలాల డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలో మార్పులు, చేర్పులు జరగవచ్చని తెలిపారు. ఓటర్ల జాబితాపై 14 నుంచి 21వ తేదీ వరకు అభ్యంతరాలను స్వీకరిస్తామని, 26 లోపు మార్పులు, చేర్పులు, తొలగింపులు చేపట్టి, 28న తుది ఓటర్ల జాబితాను ప్రకటిస్తామని తెలిపారు. సమీక్షలో జిల్లా పంచాయతీ అధికారి స్వరూప, ఎలక్షన్ సూపరింటెండెంట్ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బి.భాస్కర్, బీఆర్ఎస్ ప్రతినిధి రావెల రవి, బీజేపీ ప్రతినిధి ఏ.విజయ భాస్కర్, సీపీఎం ప్రతినిధి జోగు ప్రకాష్, బీఎస్పీ ప్రతినిధి ఎం.చంద్రశేఖర్, టీడీపీ ప్రతినిధి రామిని హరికృష్ణ పాల్గొన్నారు.

# ఖరీఫ్ కొనుగోళ్లకు ప్రణాళిక సిద్ధం చేయాలి

- రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రిన్సిపల్ సెక్రటరీ చౌహాన్



**జనగామ, మన చౌరాస్తా :** ఖరీఫ్ వరి ధ్యానం కొనుగోలుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని రాష్ట్ర సివిల్ సప్లైస్ ప్రిన్సిపల్ సెక్రటరీ డి.ఎస్. చౌహన్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఖరీఫ్ కొనుగోలు ప్రణాళికపై హైదరాబాద్ నుంచి జిల్లా అదనపు కలెక్టర్, సంబంధిత ధాన్యం కొనుగోలు అధికారులు, సివిల్ సప్లైస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో 143 లక్షల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం ఉత్పత్తి అంచనా వేయడం జరిగిందని, 89 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయాల్సి ఉందన్నారు. జిల్లా స్థాయి అధికారులు ధాన్యం కొనుగోళ్లకు ముందస్తు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోళ్లకు కావాల్సిన గన్ని బ్యాగులు సిద్ధంగా ఉంచుకోవాలని, రైతులకు ఇబ్బందులు కలుగకుండా ధాన్యం రాకను బట్టి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అదనపు కలెక్టర్ (రెవెన్యూ) రోహిత్ సింగ్ వివరిస్తూ.. జిల్లాలో 4,74,950 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పతి అవుతుందని అంచనా వేశామని, 2 లక్షల 5 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు 180 కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. 51 లక్షల గన్ని బ్యాగులు అవసరమున్నందున ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో డీఆర్డీవో వసంత, సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ హతీరాం, జిల్లా పౌరసరఫరాల అధికారి సరస్వతి, జిల్లా సహకార శాఖ అధికారి రాజేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టిపెట్టాలి

- అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

**తరిగొప్పుల, మన చౌరాస్తా :** గ్రామాల్లో పారిశుద్ధ్యంపై పంచాయతీ అధికారులు, సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ సూచించారు. జిల్లాలోని తరిగొప్పుల గ్రామపంచాయతీలో స్వచ్ఛతా హి సేవ 2024 కార్యక్రమంలో భాగంగా బుధవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో మొక్కను నాటారు. విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి స్వచ్ఛతకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం సెప్టెంబర్ 17 నుంయి అక్టోబర్ 2వ తేదీ వరకు కొనసాగుతుందన్నారు. దీనిపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. పాఠశాల పిల్లలకు స్వచ్ఛతా హి కార్యక్రమాలపై వ్యాసరచన, చిత్రలేఖనంతో పాటు వక్తృత్వ పోటీలను నిర్వహించాలని హెచ్‌ఎంలకు సూచించారు. తడి, పొడి చెత్త సేకరణపై పంచాయతీ సెక్రటరీని అడిగి తెలుసుకున్నారు. చెత్త వేస్తున్న ప్రదేశాలను గమనించాలని చెత్త చెదారం వేయకుండా అవగాహన కల్పించాలన్నారు. పంచాయతీ సిబ్బందికి ప్రమాద బీమా తప్పనిసరిగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ నాగేశ్వర చారి, ఎంపీడీవో దేవేందర్, ఎంపీవో మాలతి, జడ్పీహెచ్ఎస్ హెచ్‌ఎం దేవేందర్, పంచాయతీ సెక్రటరీ భాగ్య , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**బచ్చన్నపేట, మన చౌరాస్తా :** కట్కూరు గ్రామంలో గత సంవత్సరం ఆక్సిడెంట్ లో గాయాలై ప్రాణాపాయ స్థితి నుంచి బయట పడిన తుప్పతి వెంకటేశ్‌కు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.60 వేల చెక్కును బుధవారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ముసిని రాజు, ముసిని శ్రీశైలం, బోయ రవి, ప్రవీణ్ పాల్గొన్నారు.

# బీఎస్ఎన్ఎల్ వినియోగదారుల అవగాహన సదస్సు

**జనగామ, మన చౌరాస్తా :** జనగామ జిల్లాలో గల అన్ని టెలిఫోన్ ఎక్స్చేంజ్ ల పరిధిలోని లాండ్ లైన్, బ్రాడ్ బ్యాండ్, ఫైబర్ టు హోం, మొబైల్ వినియోగదారులకు ఈ నెల 23న ఉదయం 10 గంటలకు టెలిఫోన్ ఎక్స్ చేంజ్ ఆవరణలో అవగాహన సదస్సు నిర్వహించనున్నట్లు బీఎస్ఎన్ఎల్ జనగామ సబ్ డివిజనల్ అధికారి చంద్రగిరి ప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. దీనిలో భాగంగా వినియోగదారులకు మొబైల్ రేడియేషన్, సైబర్ నేరాలు, నకిలీ మోసపూరిత కాల్స్, సందేశాలపై అవగాహనతో పాటు బీఎస్ఎన్ఎల్ 4G ఆధునీకరణ ప్రాజెక్టు, కొత్త ఓ ఎల్ టీ లు, బీఎస్ఎన్ఎల్ మొబైల్, బ్రాడ్ బ్యాండ్ సేవాలపై సలహాలు, సూచనలు, ఫిర్యాదులు స్వీకరించబడుతాయని ప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో బీఎస్ఎన్ఎల్ డీజీఎం, ఏజీఎం, ట్రాయి అడ్వైజరీ మెంబర్, అధికారులు పాల్గొంటారని తెలిపారు.

## మున్సిపల్ సమావేశంలో పలు తీర్మానాలు



**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మున్సిపాలిటీ సాధారణ సమావేశం బుధవారం మున్సిపల్ చైర్ పర్సన్ అంకుగారి స్వరూపారాణి అధ్య క్షతన జరగగా పలు అంశాలపై తీర్మానాలు చేశారు. వైకుంఠ రథ మునకు ప్రజల అవస రాల మేరకు డోజర్ బ్లేడ్ ఫిట్ చేయడం, 12 వా ర్డులలో సేకరించిన తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయుట కోసం బాసిల్ ఏజెన్సీ అగ్రిమెంట్ చేయడం, ప్రజలకు స్వచ్ఛమైన మంచి మాంసాహారాన్ని అందించుటకు జంతు వదశాలను ఏర్పాటు చేయడం, పట్టణంలో స్వాగతం, సుస్వాగతం బోర్డులను రోడ్లపై ఏర్పాటు చేయడం, పట్టణ పరిశుభ్రత, బతుక మ్మ పండుగ ఏర్పాట్లపై పలు తీర్మారాలను చేశారు. సమావేశంలో మున్సిపల్ కమిషనర్ నాగేందర్, మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణతో పాటు మున్సిపల్ కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు యాంటీ డ్రగ్స్‌పై అవగాహన

**చేర్యాల, మన చౌరాస్తా :** చేర్యాల మండలంలోని ముస్త్యాల మోడల్ స్కూల్ లో సిద్దిపేట కమిషనర్ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్స్ కమిటీతో విద్యార్థులకు ఎస్సై నిరేష్ అవగాహన కల్పించారు. ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు డ్రగ్స్ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, వాటి వల్ల భవిష్యత్తు నాశనంచేసుకోవద్దని, విద్యార్థి దశలోనే మంచి లక్ష్యాలు ఎంచుకొని ముందుకుసాగాలన్నారు. కార్య క్రమంలో ఏఎస్ఐ నవీన్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# సమరయోధులను అవమానించారు

- **జనగామ కలెక్టర్‌పై ఫిర్యాదు చేస్తాం**
- **సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి**




**జనగామ, మన చౌరాస్తా :** తెలంగాణ ప్రాంతంలో దేశ స్వతంత్రం కోసం నైజాం రజాకార్లకు వ్యతిరే కంగా పోరాడి మరణించిన సమర యోధులను జనగామ జిల్లా కలెక్టర్ రిజ్విన్ బాషా అవమాన పరిచారని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి ఆరోపించారు. సెప్టెంబర్ 17న జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వం అధికారికంగా నిర్వ హించిన ప్రజాపాలన కార్యక్రమం సందర్భంగా సమరయోధులను కానీ సమర యోధుల కుటుం బాలను కానీ పిలవ లేదన్నారు. నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడి విశ్వ రాక్షసుడు విసునూరు రామచంద్రారెడ్డి కొడుకు బాబు దొరను జనగామ రైల్వే స్టేషన్‌లో పారిపోతుంటే హతమార్చిన గొప్ప గెరిల్లా సాయుధ పోరాట యోధుడు దర్గ్యా న్యాయక్ 106 సంవత్సరా వయస్సు నేటికీ సజీవ సాక్షంగా ఉన్నాడని, ఆయన ఎందుకు సన్మా నించలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కార్య క్రమం లాగా జరిపి అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారని మండిపడ్డారు. భారత రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాల్సిన కలెక్టర్ ప్రొటోకాల్ ప్రకారం మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డికి ఏ పదవి లేకుండా వేదిక పైకి పిలవడం సరైంది కాదన్నారు. ప్రతాపరెడ్డిని పిలిస్తే అన్ని పార్టీలకు సంబంధించిన ప్రతినిధులను కూడా పిలువాల్సిం దన్నారు. ఈ విషయంపై కలెక్టర్ పై గవర్నర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. మాజీ ఎమ్మెల్యేగా ఉండి ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి పనిచేయాల్సిన కొమ్మూరి ప్రతాపరెడ్డి జనగామ నియోజకవర్గంలో అధికార పదవి లేకుండా రాజ్యాంగ యేతర శక్తిగా వ్యవహరిస్తూ అధికారులను ఇబ్బందుల గురిచేస్తూ ప్రొటోకాల్ లేకుండా కార్యక్రమాల్లో పాల్గొంటూ ప్రజాస్వా మ్యాన్ని రాజ్యాంగాన్ని ఖూనీ చేస్తు అపహస్యం చేస్తున్నాడని మండిపడ్డారు. కొమ్మూరి తన పద్ధతి మార్చుకోకపోతే ప్రజలను సమీకరించి తగిన బుద్ధి చెప్తామనిహెచ్చరించారు. కార్య క్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, అహల్య, జిల్లా కమిటీ సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్, భూక్య చందు నాయక్, పట్టణ నాయకులు బాల్నే వెంకట్, మల్లయ్య, కల్యాణం లింగం, బొట్ల శ్రావణ్, పాము కృష్ణమూర్తి పాల్గొన్నారు.



## అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం

**బచ్చన్నపేట, మన చౌరస్తా :** బచ్చన్నపేట మండలం బండనాగారం, కొడవటూ రు అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆర్బీఎస్‌కే టీం సభ్యులు పిల్లల ఎత్తు, బరువులను చెక్ చేశారు. కార్య క్రమంలో సీడీపీవో రమాదేవి, సూపర్‌వైజర్ మనోహర, కార్యదర్శి రూపచైతన్య, ఆర్బీఎస్‌కే టీమ్ సభ్యులు కృపాకర్ రావు, అశోక్, శౌరిల్, సబ్ సెంటర్ డాక్టర్ ఝాన్సీ, ఏఎన్ఎం సునంద, అంగన్‌వాడీ టీచర్లు సుంకోజు రజిత, ప్రేమ, లక్ష్మి, శ్యామల, ఆశా వర్కర్స్ అనిత, అనూష పాల్గొన్నారు.



## మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్

**చేర్యాల, మన చౌరాస్తా :** ఆరు గ్యారంటీలతో ప్రభుత్వానికి వచ్చిన కాంగ్రెస్ మాట నిల పెట్టుకుందని ఆ పార్టీ మండల నాయకుడు ఆరుట్ల వినీత్ బాబు, కడవేరు గు మాజీ ఎంపీటీసీ నాగభూషణం అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం అభయహస్తం, మహాలక్ష్మి పథకం కింద రూ.500లకే వంట గ్యాస్ లాంటి పథకాలు ఎన్నో కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని అన్నారు. ఈ సందర్భం గా లబ్ధిదారులకుగ్రామ కార్యదర్శి వీరబాబు ధ్రువ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాగోతం బాలచంద్రన్, విజయ్, దొంగల లింగారెడ్డి, సుదర్శన్, నౌషాద్, భాస్కర్ రెడ్డి, కందుకూరు సత్తయ్య, కొమ్ముల మధు, శీను, ఎండి షఫీ గ్రామస్తులు మహిళలు పాల్గొన్నారు.

WANTED విలేకరులు కావలెను



www.manachourasta.com
మన చౌరాస్తా
The Complete News way




'మన చౌరాస్తా' తెలుగు దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా స్టాఫర్లు, కంట్రీబ్యూటర్లు కావలెను. తెలుగు భాషపై పూర్తి స్థాయిలో పట్టు.. సమకాలీన రాజకీయాలు, సామాజిక అంశాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి 'మన చౌరాస్తా' సాదర స్వాగతం పలుకుతోంది.

సెల్ : 9676400812

# అందుకే..బాలీవుడ్‌కు నో..!

## ఆసక్తికర విషయం చెప్పిన రమ్యకృష్ణ

**మన చౌరాస్తా, సినిమా :** 2015 సంవత్సరంలో ఎస్.ఎస్ రాజమౌళి తెరకెక్కించిన 'బాహుబలి' సినిమా ప్రపంచ వ్యాప్తంగా రూ.650 కోట్ల వసూళ్లు రాబట్టింది. అప్పటికి అదే పెద్ద రికార్డ్. ఆ తర్వాత రెండేళ్లకు 2017లో ఈ చిత్రానికి సీక్వెల్ 'బాహుబలి 2' వచ్చింది. వసూళ్ల పరంగా ఈ సినిమా చరిత్ర సృష్టించింది. ప్రపంచ వ్యాప్తంగా బాక్సాఫీస్ వద్ద రూ.1,788 కోట్ల కలెక్ట్ చేసి తెలుగు సినిమా స్థాయి పెంచేసింది. ఈ సినిమాతో ప్రభాస్ పాన్ ఇండియన్ స్టార్ అయ్యాడు, అయితే ఈ సినిమా ప్రభాస్ కు ఎంత పేరు వచ్చిందో మరో నటికి కూడా అంతే పేరు వచ్చింది. ఆమె ఎవరో కాదు ఈ సినిమాలో శివగామి దేవిగా నటించిన రమ్యకృష్ణ. ఈ సినిమా తర్వాత రమ్య క్రేజ్ మరింత పెరిగింది. అప్పటికే టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా రాణించిన ఆమె.. సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టి అడపాదడపా సినిమాలు చేస్తూ వచ్చింది . కానీ శివగామిగా ఆమె చేసిన పాత్ర ప్రేక్షకులను కట్టిపడేసింది. ఈ సినిమాతో ఆమెకు మంచి పాపులారిటీ వచ్చింది. అయితే అంతకు ముందు రమ్యకృష్ణ సౌత్‌తో పాటు బాలీవుడ్ సినిమాల్లో కూడా నటించింది. అయితే కొంతకాలం తర్వాత హిందీ చిత్ర పరిశ్రమకు దూరమయ్యారు. 1983లో 'వెల్లై మనసు' అనే సినిమా విడుదలైంది. ఈ సినిమాతో రమ్య తన సినీ జీవితాన్ని ప్రారంభించింది. ఇది తమిళ్ సినిమా. ఆ తర్వాత భలే మిత్రులు సినిమాతో తెలుగు చిత్రసీమలోకి అడుగుపెట్టింది రమ్యకృష్ణ. ఆ తర్వాత ఆమె మలయాళం, కన్నడ భాషా చిత్రాలలో కూడా కనిపించింది. అలాగే 1988 సంవత్సరంలో రమ్య తన తొలి హిందీ సినిమా చేసింది. 1988లో ఫిరోజ్ ఖాన్, రాజేష్ ఖన్నా, అమ్రిష్ పూరి నటించిన 'దయావాన్' అనే చిత్రం విడుదలైంది. ఈ సినిమా ద్వారా రమ్యకృష్ణ బాలీవుడ్‌కి పరిచయం అయ్యింది. ఇందులో ఆమె డ్యాన్సర్ పాత్రలో కనిపించింది. ఆ తర్వాత ఈ సీనియర్ బ్యూటీ అమితాబ్ బచ్చన్ , గోవిందాల 'బడే మియాన్ చోటే మియాన్' అలాగే షారుఖ్ ఖాన్ 'చాహత్' వంటి అనేక హిందీ చిత్రాలలో నటించింది. ఆ తర్వాత అనుకోకుండా హిందీకి దూరం అయ్యింది. దీని గురించి గతంలో ఆమె మాట్లాడుతూ.. హిందీ చిత్రసీమలో తన సినిమాలేవీ పెద్దగా ఆడలేదని, అయితే అప్పటికే తాను తెలుగు సినిమాల్లో స్టార్ గా మారిపోయానని అని చెప్పింది. తెలుగు సినిమాని వదిలి బాలీవుడ్‌లో చేసే రిస్క్ తాను తీయను అని అందుకే బాలీవుడ్‌కి దూరంగా ఉంటున్నా అని ఆమె అన్నారు. ఏ ఇండస్ట్రీలో అయినా సక్సెస్ ఫుల్ సినిమా ఇవ్వడమే ముఖ్యమని, తెలుగులో ఇస్తున్నానని, తెలుగులో హాయిగా ఫీల్ అవుతున్నానని రమ్యకృష్ణ చెప్పకొచ్చారు.